క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం

హాలహర్వి: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమని పార్టీ మండలాధ్యక్షుడు రామిరెడ్డి పేర్కొన్నారు. ఆయన మంగళవారం కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజా మద్దతు వైఎస్సార్‌సీపీకే ఉందని దీమా వ్యక్తం చేశారు. గ్రామస్థాయి నుంచి సీఎం జగనన్న చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తూ ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. పార్టీ మండల కో-కన్వీనర్ మల్లికార్జున, సీనియర్ నాయకులు కృష్ణ, గంగాధర్,పరశురాం , గోపాల్, సుంకన్న పాల్గొన్నారు.

గురజాల క్షేత్రం హుండీ ఆదాయం రూ.2.16 లక్షలు

నందవరం: గురజాల రామలింగేశ్వర స్వామి క్షేత్రం హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించగా రూ.2,16,930 సమకూరినట్లు ఆలయ ఈఓ దినేష్ వెల్లడించారు. హుండీ లెక్కింపులో ఆదోని డివిజన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ నరసింహులు, కెనరా బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'పల్స్ పోలియో' పరిశీలన

మద్దికెర: ఐదేళ్లలోపు వయసున్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని జిల్లా వైద్య విస్తరణాధికారి శ్రీనివాసులు సూచించారు. ఆయన మంగళవారం మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో ఇంటింటికీ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలు పోలియో బారిన పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయన్నారు. ప్రతి చిన్నారి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. సర్పంచ్ విజయుడు, ఏఎన్‌ఎం గాయత్రి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు స్కూళ్లలో ఉచిత అడ్మిషన్లు

గోనెగండ్ల: విద్యాహక్కు చట్టంలో భాగంగా ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లకు అడ్మిషన్ కోసం ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎంఈఓలు రామాంజనేయులు, నీలకంఠ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రతికుల పరిస్థితులను ఎదుర్కొంటున్న పిల్లలు (అనాథలు, హెచ్‌ఐవీ బాధితులు, విభిన్న ప్రతిభావంతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీ వర్గాల పిల్లలు సమీప ప్రాంతంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతిలో ప్రవేశం కోసం http:// cse.ap.gov.in వెబ్‌సైట్‌లో ఈ నెల 25వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీరు

నందవరం: జలజీవన్ పథకం ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తామని ఎంపీడీఓ కిరణ్‌మోహన్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరాముడు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పొదుపు మహిళలతో మండలాధికారులు హర్ ఘర్ జల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జలజీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో ఇంటింటికీ కుళాయి కనెక్షన్ మంజూరు చేస్తామన్నారు. నందవరం మండలానికి రూ.12 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఈ పథకం కింద పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో పొదుపు మహిళలు పనులు ప్రారంభించి, పర్యవేక్షించాలన్నారు. వేసవి దృష్ట్యా పల్లెల్లో తాగు నీటి ఎద్దడి నివారణలో భాగంగా పనులు త్వరగా ప్రారంభిస్తామని వివరించారు. వైకేపీ ఏపీఎం చిన్నవీరన్న, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

పన్నులు వసూలు చేయండి

ఆలూరు: పత్తికొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 150 గ్రామ పంచాయతీలలో పన్ను వసూళ్లను సిబ్బంది వేగవంతం చేయాలని డీఎల్‌డీఓ ప్రకాష్‌నాయుడు సిబ్బందిని ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన మంగళవారం ఇంటి పన్నులు, డంపింగ్ యార్డు, గ్రామంలో తాగునీరు, పారిశుద్ధ్యం తదితర పనులపై సమీక్షించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

ఎమ్మిగనూరురూరల్: అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సెబ్ సీఐ భార్గవరెడ్డి హెచ్చరించారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ మంత్రాలయం మండలం చెట్నంపల్లి దగ్గర తెల్లవారు జామున 2 గంటల సమయంలో తనిఖీలు నిర్వహించి కౌతాళం మండలం గుడికంబాల నుంచి ఏపీ 35 వై 4649 నంబర్ గల టిప్పర్‌లో ఆత్మకూరుకు ఇసుకను తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. టిప్పర్లో 28 మెట్రిక్ టన్నులు ఉండాల్సిండగా 41 మెట్రిక్ టన్నులు ఇసుక ఉన్నట్లు గుర్తించామన్నారు. అదనంగా 18 మెట్రిక్ టన్నులు ఉన్నందున రూ. 41 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. అలాగే మంత్రాలయం వద్ద నది నుంచి అక్రమంగా ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. నాలుగు మెట్రిక్ టన్నుల ఇసుక ఉండటంతో రూ.10 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు.

ఎఫ్‌పీఓ గోడౌన్ తనిఖీ

హొళగుంద: స్థానిక తహసీల్దారు కార్యాలయ వెనుక భాగంలో నిర్మించిన రైతు ఉత్పత్తిదారుల సంఘం(ఎఫ్‌పీఓ) గోడౌన్‌ను మంగళవారం అధికారుల బృందం తనిఖీ చేసింది. జిల్లా సూక్ష్మ నీటి సాగు అధికారిణి ఉమాదేవి, ఉద్యానవన అధికారి రామాంజనేయులు తదితరులు గోడౌన్ నిర్మాణం, మెటీరియల్స్ తదితర వాటిని పరిశీలించారు. ఎఫ్‌పీఓ సీసీ తుకారాముడు, ఐకేపీ ఏపీఎం హనుమంతుకు గోడౌన్ వినియోగం, ఇతర అంశాలపై సూచనలు చేశారు. ఉద్యాన అధికారి హరేంద్ర, ఎఫ్‌పీఓ అధ్యక్షుడు మహబూబ్ పీర్‌సాబ్, సెక్రటరీ రామలింగ, తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే గ్రామాల అభివృద్ధి



పత్తికొండలో సీసీ రోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

పత్తికొండ రూరల్: గత ఐదేళ్లుగా పాలనలో కొత్త ఒరవడిని సృష్టించి, జనరంజక పాలన అందించిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధం కావాలని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పిలుపునిచ్చారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పూర్తి చేసిన రూ.1.95 కోట్ల అభివృద్ధి పనులను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. పత్తికొండ రాజీవ్ నగర్ కాలనీలో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు, గాంధీనగర్‌లో రూ.25 లక్షలు, కొండగేరిలో రూ.28 లక్షలు, ఎస్సీ కాలనీలో రూ.10 లక్షలు, సెబ్ స్టేషన్ దగ్గర రూ.13 లక్షలు, సవారమ్మ కాలనీలో రూ.10 లక్షలు, యశోదా టవర్స్ కాలనీలో రూ.15 లక్షలు, బ్రాహ్మణవీధి నుంచి సచివాలయం - 4, 5 వరకు రూ.10 లక్షలు, సబ్‌జైల్ ఎదురుగా కుమ్మరివీధిలో రూ.10 లక్షలు, ముస్లిం శ్మశాన వాటిక నుంచి ఈద్గా వరకు రూ.10 లక్షలు, మెయిన్‌రోడ్డు నుంచి డిగ్రీకాలేజీ వరకు రూ.5 లక్షలు, 17వ వార్డులో రూ.10 లక్షలు, అంగన్‌వాడీ కేంద్రం దగ్గర రూ.5 లక్షలతో పూర్తిచేసిన సీసీ రోడ్లు, డ్రెయిన్‌లను సర్పంచు కొమ్ముదీపిక, వైస్ సర్పంచ్ పల్లెకళావతి, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మలతో కలిసి ఎమ్మెల్యే శ్రీదేవి ప్రారంభించారు. అనంతరం నలకదొడ్డి గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, రూ.24 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఎంపీపీ నారాయణదాస్, జెడ్పీటీసీ ఉరుకుందమ్మ, పార్టీ నాయకులు సోమశేఖర్, శ్రీరంగడు, నీలకంఠ, లలితరామచంద్ర, కాంట్రాక్టర్ దశరథరామిరెడ్డి, గుజ్జులక్రిష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

8న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

కృష్ణగిరి: మండల పరిధిలోని చుంచు ఎర్రగుడి గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 8వ తేదీ నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు భీమిరెడ్డి, గిడ్డయ్య, జనార్దన్‌లు తెలిపారు. విజేత జట్లకు వరుసగా రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు అందించనున్నామన్నారు. రూ.500 ఎంట్రీఫీజు ఉంటుందన్నారు. పాల్గొనదలచిన జట్లు 96188 19533, 73308 69287 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

7న జిల్లాస్థాయి పోటీలు

ఆస్పరి: మండలంలోని బిణిగేరిలో వెలసిన శ్రీగిరి పంచలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 7వ తేదీన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సూరి, ఓబులేసు, గోవిందు మంగళవారం తెలిపారు. గెలుపొందిన జట్లకు వరుసగా రూ.15,016, రూ.10,016, రూ.7,016, రూ.4016 నగదు బహుమతులు అందించనున్నట్లు చెప్పారు. ఆసక్తి గల జట్లు ఈ నెల 6వ తేదీలోపు ఎంట్రీ ఫీజు రూ.400 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు సెల్ 93819 86846, 63004 88255 నంబర్లను సంప్రదించాలన్నారు.

వైభవంగా ఉరుసు



స్వామి వారి గుర్రాన్ని ఊరేగిస్తున్న గ్రామస్తులు

గోనెగండ్ల: మండల పరిధిలోని హెచ్ కై రవాడి గ్రామంలో మంగళవారం హజరత్ అల్లిసాహెబ్ స్వాముల ఉరుసు అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామున స్వామివారి గుర్రాన్ని పెద్ద దర్గా నుంచి అల్లిసాహెబ్ స్వామి దర్గా వరకు ఊరేగించారు. భక్తులు అడుగడుగునా స్వామి వారి గుర్రానికి పూజలు చేశారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి



ఎమ్మిగనూరు వెంకటాపురం కాలనీలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సృజన, చిత్రంలో ఎస్పీ కృష్ణకాంత్

ఎమ్మిగనూరుటౌన్: ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సృజన ప్రజలకు పిలుపునిచ్చారు. భావి తరాల భవిష్యత్‌ను నిర్ణయించేవి ఎన్నికలే అన్నారు. ఎమ్మిగనూరులో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, ఆదోని సబ్‌కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, నియోజవర్గ ఓటరు నమోదు అధికారి నాసరరెడ్డితో కలిసి పరిశీలించారు. పోలింగ్‌సిబ్బందికి ఈవీఎం మిషన్లు పంపిణీ చేసేందుకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేంద్రం ఏర్పాటు చేశారు. దీనిని కలెక్టర్, ఎస్పీ పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. పట్టణంలో సమస్యాత్మకమైన వెంకటాపురం కాలనీ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి ప్రాథమిక పాఠశాల ఆవరణలో కలెక్టర్ గ్రామ సభ నిర్వహించి ఓటు ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలకమైన ఎన్నికలు ప్రశాంతంగా జరిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎన్నికల రోజు అల్లర్లకు పాల్పడినా, పోలింగ్ సిబ్బందిని ఇబ్బందులకు గురిచేసినా కఠిన చర్యలు తప్పవన్నారు. తహసీల్దార్లు శేషారెడ్డి, పార్వతి, ఓబులేసు, ఎన్నికల డీటీ గురురాజారావు, డీఎస్పీ సీతారామయ్య, సీఐ మధుసుదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు రూరల్: నియోజకవర్గంలో ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ సృజన, ఎస్పీ కృష్ణకాంత్‌తో కలిసి పరిశీలించారు. ఈవీఎంలు, వీవీ ప్యాడ్లు భద్రపరిచే స్ట్రాంగ్ రూంలకు మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని, విద్యుత్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఈవీఎంల పంపిణీకి ఏర్పాట్లు, పోలింగ్ సామగ్రి, సిబ్బందిని తరలించే బస్సుల పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి అన్ని రకాలు మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ.. స్ట్రాంగ్ రూం వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలింగ్ సామగ్రిని తరలించే బస్సులకు ఎస్కార్ట్ టీం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పెద్దహోతూరు గ్రామంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన 159, 160, 162 లను పరిశీలించారు. పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, ఆలూరు ఆర్‌ఓ రామునాయక్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్, సీఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

పత్తికొండ రూరల్: నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు మెటీరియల్ పంపిణీ చేసే ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్‌ను జిల్లా కలెక్టర్ జి.సృజన ఎస్పీ కృష్ణకాంత్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం ప్రజలకు ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఆర్డీఓ నీలపు రామలక్ష్మి, డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దారు మాధవరావు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

బ్రహ్మగుండం దేవస్థాన కమిటీ ప్రమాణ స్వీకారం

వెల్దుర్తి(కృష్ణగిరి): బ్రహ్మగుండం క్షేత్రం ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం మంగళవారం అట్టహాసంగా జరిగింది. క్షేత్రంలోని శ్రీరాములవారి దేవాలయంలో ఈఓ రామాంజనేయులు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి, జెడ్పీటీసీ సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజ సమక్షంలో నూతన కమిటీ సభ్యులు బొమ్మన పెద్దిరెడ్డి, సి.సత్యనారాయణ, వై.వెంకటరమణమ్మ, బి.సుజాత, కె.పుల్లమ్మ, వి.శివమ్మ, ఎం.మధు, ఎక్స్ అఫీషియో మెంబర్‌గా అర్చకులు టి.శివ ఎన్నికకాగా ఆలయ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సభ్యులు ఏకగ్రీవంగా బొమ్మన పెద్దిరెడ్డిని చైర్మన్‌గా ఎన్నుకున్నారు. అనంతరం కామేశ్వరీదేవి సమేత బ్రహ్మేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదే కమిటీ గత నాలుగేళ్లుగా నియమింపబడుతూ క్షేత్రంలో దాదాపు అరకోటికి పైగా నిధులతో అభివృద్ధి పనులు, భక్తులకు సౌకర్యాలు కల్పించడం విశేషం.

మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్లు విడుదల

బ్రహ్మగుండం క్షేత్రంలో ఈనెల 8వ తేదీ నుంచి నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్లను నూతన కమిటీ చైర్మన్, అతిథులు, సభ్యులు విడుదల చేశారు. 8న రాత్రి జాగరణ, స్వామి వారి కల్యాణం, నాటక ప్రదర్శన, 9న పారాయణం, 10న రథోత్సవం, 11న వసంతోత్సవం, సీనియర్ కేటగిరీ విభాగంలో ఒంగోలు కోడెలకు బండలాగుడు పందేలు నిర్వహించి విజేతలకు వరుసగా రూ.50 వేలు, రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు బహుమతులు అందించనున్నారు. పాల్గొనదలచిన వారు 94929 46201 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఆలయ మాజీ ఈఓ హనుమంతరావ్, వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి వెంకట్‌నాయుడు, అగస్టీన్, వెంకటేశ్వర్లు, శివారెడ్డి, రఘురెడ్డి, ఆరిఫ్, ఎల్లయ్య, రమేశ్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి



మాట్లాడుతున్న ఈఆర్వో నాసరరెడ్డి, డీఎస్పీ సీతారామయ్య

ఎమ్మిగనూరురూరల్: నియోజకవర్గంలో పార్లమెంటు, శాసన సభకు జరిగే ఎన్నికలు ప్రశాంతంగా జరిగే చూడాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి, డీఎస్పీ సీతారామయ్య సూచించారు. వారు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం మండలాల తహసీల్దార్లు, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. అధికారులు, పోలీస్ అధికారులు తమకు కేటాయించిన కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించి ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను గుర్తించాలని, సౌకర్యాలు లేని కేంద్రాల్లో వసతులు కల్పించే విధంగా చూడాలన్నారు. ప్రతి అధికారి తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. తహసీల్దార్లు భూపతిపార్వతి, ఓబులేసు, సీఐలు మధుసూదన్‌రావు, మోహన్‌రెడ్డి, రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టెంకాయల విక్రయ హక్కుల వేలం

నందవరం: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని గురజాల రామలింగేశ్వర స్వామి ఆలయంలో టెంకాయల విక్రయ హక్కుల వేలంపాట నిర్వహించినట్లు ఈఓ దినేష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆలయంలో ఆదోని డివిజన్ దేవాలయాల ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పెద్ద నరసింహులు ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. ఈఓ మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన కురవ హనుమంతు వేలంలో రూ.1,26,500 హెచ్చుపాడి టెండర్ దక్కించుకున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం ఉత్సవాల్లో టెంకాయలు విక్రయించుకోవాలని టెండర్‌దారుడికి సూచించారు. అనంతరం ఉత్సవ ఏర్పాట్లలో భాగంగా భక్తుల క్యూలైన్లు, జాతరలో మిఠాయి కొట్ల ఏర్పాటుకు స్థలాలు, టికెట్ కౌంటర్ల ఏర్పాట్లను ఈఓ పరిశీలించారు. గ్రామ పెద్దలు, ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి

సంక్షేమ ప్రభుత్వాన్ని నిలబెట్టుకుందాం

ఎమ్మిగనూరుటౌన్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, జేసీఎస్ కన్వీనర్లు కృషి చేయాలని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రాత్రి పట్టణంలోని కుర్ణి కల్యాణ మండపంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, జేసీఎస్ కన్వీనర్లు, పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో పార్టీ సమన్వయకర్త బుట్టారేణుక, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు, అందించిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. సంక్షేమ ప్రభుత్వాన్ని నిలబెట్టుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో టీడీపీ చేసిన అభివృద్ధి శూన్యమని ఆ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు.

సమష్టిగా పనిచేద్దాం

నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో పనిచేయాలని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బుట్టారేణుక పిలుపునిచ్చారు. సీఎం వైఎస్ జగన్ ప్రజా సంక్షేమం, అభివృద్ధిని సమానంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఎక్కడా అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పథకాలు లబ్ధిదారుల అకౌంట్లలో జమ అయ్యేలా ఆదర్శ పాలన సాగిస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలతో ప్రజలు మోసపోయారని అలాంటిది పునరావృతం కాకుండా ప్రజలను చైతన్య పరిచి మళ్లీ జగనన్నను సీఎంగా చేసుకోవాలని కోరారు. పార్టీ పట్టణాధ్యక్షుడు బుట్టారంగయ్య, మండల కన్వీనర్ బీఆర్ బసిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కేఎస్ రఘు, వైస్ చైర్మన్ నజీర్‌అహమ్మద్, జిల్లా వక్ఫ్‌బోర్డ్ ఉపాధ్యక్షుడు రియాజ్‌అహమ్మద్ ప్రసంగించారు. కుర్ణికరికాల కార్పొరేషన్ చైర్మన్ బుట్టా శారదమ్మ, నీలకంఠప్ప, ప్రత్యుల్, తదితరులు పాల్గొన్నారు.

రైలు పట్టాలపై వృద్ధుడి మృతదేహం

తుగ్గలి: మండల పరిధిలోని పెండేకల్లు రైల్వే జంక్షన్ సమీపంలో రైలు పట్టాలపై వృద్ధుడి మృతదేహాన్ని మంగళవారం స్థానికులు గుర్తించారు. రామకొండ కుర్వ శివయ్య (70) మూడు రోజుల క్రితం డోన్‌కు వెళుతుండగా ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి పడి మృతి చెంది ఉండొచ్చని డోన్ రైల్వే పోలీసులు భావిస్తున్నారు. మృతదేహం కుళ్లిపోయి గుర్తుపట్టలేంతగా ఉంది. ఈనెల 2న పెండేకల్లు రైల్వే జంక్షన్ నుంచి గుంతకల్లుకు వెళ్లే సమయంలో ప్రమాదం జరిగి ఉండవచ్చన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు డోన్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ మధుసుధాకర్ తెలిపారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం



సోమలగూడూరులో సిద్ధం పోస్టర్లను అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

తుగ్గలి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా కృషి చేద్దామని ఆ పార్టీ నాయకులు రంగనాథ రెడ్డి, సచివాలయ కన్వీనర్ రంజాన్ పిలుపునిచ్చారు. మంగళవారం చెన్నంపల్లిలో 'మేము సిద్ధం ..మా బూత్ సిద్ధం' కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకునేలా చేపట్టాల్సిన కార్యక్రమాలపై పార్టీ శ్రేణులతో చర్చించారు. సంక్షేమ పథకాల లబ్ధి, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకతను గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు జనార్దనరెడ్డి, పులికొండ, నాగిరెడ్డి, సుంకన్న, సుధాకర్, పాల్గొన్నారు.

నందవరం: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు పనిచేయాలని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు విరుపాక్షి రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగరాజు, మండల జేసీఎస్ కన్వీనర్ చాంద్‌బాషా పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని నాగలదిన్నె, మిట్టసోమపురం గ్రామాలలో 'మేము సిద్ధం ..మా బూత్ సిద్ధం' కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలు, బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ..రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. ప్రతి ఇంటికీ అందించిన సంక్షేమాన్ని గుర్తు చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు తిమ్మప్ప, రాజేష్‌శెట్టి, నరసింహులు, నాగప్ప, లింగన్న, బోజ్జప్ప, తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

కృష్ణగిరి: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ కేశ సుభాషిణి అన్నారు. మండల పరిధిలోని పోతుగల్లు, ఎరుకలచెర్వు, చుంచుఎర్రగుడి, చిట్యాల, కోయిలకొండ, ఆలంకొండ, కటారుకొండ, లక్కసాగరం గ్రామ సచివాలయాల పరిధిలోని సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు, వలంటీర్లు, గృహసారథులతో వారు సమావేశం నిర్వహించారు. ప్రతి బూత్‌లో కన్వీనర్‌తోపాటు బూత్ అధ్యక్షుడిని ఎన్నుకుని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న చేసిన మంచిని వివరించాలన్నారు.

ఎమ్మిగనూరుటౌన్: ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఏర్పాటు చేసేలా ప్రచార పర్వం ప్రారంభిస్తామని పార్టీ పట్టణాధ్యక్షుడు బుట్టారంగయ్య, కోఆపరేటివ్ స్టోర్స్ చైర్మన్, జేసీఎస్ పట్టణ కన్వీనర్ షబ్బీర్‌అహమ్మద్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 7, 8, 9, 10వ వార్డుల పరిధిలో 'మేము సిద్ధం- మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించి కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.

మేలు జరిగి ఉంటేనే ఓటు వేయండి



సమన్వయకర్త విరూపాక్షిని గజమాలతో సత్కరిస్తున్న కార్యకర్తలు

దేవనకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న పాలనలో మేలు జరిగిఉంటే వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి మరోసారి గెలిపించాలని పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బి.విరూపాక్షి ప్రజలను కోరారు. ఆయన మంగళవారం మండలంలోని వెలమకూరు, సింగాపురం, కూకటికొండ, పల్లెదొడ్డి, గద్దెరాళ్ల గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విరూపాక్షి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగనన్న చేస్తున్న మంచి కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. నాయకులు కబీర్‌దాస్, యూసుఫ్,దివాకర్‌నాయుడు, లుముంబా, శ్రీనివాసులు, ధనుంజయయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు

పల్లెదొడ్డి గ్రామంలో టీడీపీకి చెందిన 50 కుటుంబాల వారు మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆలూరు ఇన్‌చార్జ్ విరూపాక్షి ఆధ్వర్యంలో ఆ పార్టీలోకి చేరారు. ఆయన పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

జగనన్న పాలనలో సమన్యాయం

వెల్దుర్తి(కృష్ణగిరి): సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల్లో సంతృప్తి కనిపిస్తోందని, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి అన్నారు. స్థానిక జామా మసీదు ఆధ్వర్యంలో ఖబరస్తాన్ షాపింగ్ కాంప్లెక్స్‌లో నూతనంగా నిర్మించిన రెండు గదులను ఆయన మంగళవారం ప్రారంభించారు. ముస్లిం పెద్దలతో కలిసి దువాలో పాల్గొన్నారు. నాయకులు గట్టు ఆరిఫ్, సుంకన్న, ఇమాం తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అవాస్తవాలు, అబద్దాలతో టీడీపీ రాజకీయాలు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వెల్దుర్తి(కృష్ణగిరి): అవాస్తవాలు, అబద్దాలతో మాయచేయడమే టీడీపీ నాయకులు అనుసరిస్తున్న కుటిల రాజకీయమని రామళ్లకోట వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి మాధవస్వామి, మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణారెడ్డి, మండల కో-ఆప్షన్ మెంబర్ మాలిక్‌బాష, డీలర్ శ్రీను దుయ్యబట్టారు. మంగళవారం వారు రామళ్లకోటలో మాట్లాడుతూ.. సోమవారం గ్రామంలో టీడీపీ ఇన్‌చార్జ్ కేఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో పట్టుమని పది కుటుంబాలు ఆ పార్టీలో చేరితే అనుచరులతో హడావుడి చేసి 150 కుటుంబాలు తమ పార్టీలో చేరినట్లు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్నారు. పార్టీ మారిన వ్యక్తి అభివృద్ధి జరగలేదనడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. రామళ్లకోట గ్రామంలో సీఎం జగనన్న పాలనలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కృషితో జరిగిన అభివృద్ధిని వివరించారు. గ్రామంలో రూ.3 కోట్లతో డ్రైనేజీ పనులు, రూ.70 లక్షలతో సీసీ రహదారులు నిర్మించినట్లు తెలిపారు. లో ఓల్టేజీ సమస్య తీరేలా 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు, రూ.అరకోటి నిధులతో వెల్దుర్తి నుంచి రామళ్లకోటకు, రామళ్లకోట నుంచి బేతంచెర్ల వైపు డబుల్ రోడ్డు పనులు, ఇంటింటికీ కుళాయి, ఓహెచ్‌ఎస్‌ఆర్‌ల ఏర్పాటు, విద్యుత్ లైన్ల ఎత్తు పెంచడం, రూ.45 కోట్ల సంక్షేమ పథకాల అమలుతో పాటు సచివాలయాలు, ఆర్బీకే, హెల్త్ క్లినిక్ నిర్మాణాలు, నాడు - నేడు కింద అదనపు గదుల నిర్మాణాలు, పీహెచ్‌సీ మంజూరు, డాక్టర్ల నియామకాలు, ఇచ్చిన ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరు కనబడలేదా అని ప్రశ్నించారు. గత టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన శాశ్వత అభివృద్ధి పథకం ఒక్కటైనా ఉంటే చూపాలన్నారు. సచివాలయాల కన్వీనర్ బీటీ నాయుడు, వనంశ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లు, డీలర్ శేశాలు, యూనిష్ బాష, రామకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం



అశేష భక్తజనం మధ్య బండేగురుడి రథోత్సవం

నందవరం: మహిమాన్విత సద్గురు బండేగురు స్వాముల 118వ జాతర అత్యంత వైభవంగా జరిగింది. మండలంలోని పూలచింత గ్రామంలో వెలసిన సద్గురు వరబండేగురుస్వాముల జాతర మహోత్సవాన్ని పీఠాధిపతి శంకరప్ప స్వామి, ఉప పీఠాధిపతి బండేగురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టి రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. మధ్యాహ్నం సద్గురువుకి పల్లకీ సేవ, నందికోలు సేవ, శ్రీవారి మూలస్థానానికి పూజా కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం భక్తకోటి జనుల మధ్య స్వామి రథోత్సవం అత్యంత రమణీయంగా సాగింది. డోలు, సన్నాయిలు, బ్యాండు మేళాల మధ్య స్వామి ప్రభోత్సవం కనువిందు చేసింది. స్వామి మఠం నుంచి రథాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి లాగి తిరిగి యథాస్థానానికి చేర్చారు. సర్పంచ్ అక్కమహాదేవి, గ్రామపెద్దలు, భక్త బృందం పాల్గొన్నారు.

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆస్తి విరాళం

తుగ్గలి: రెండేళ్ల క్రితం కరోనా మహమ్మారితో ఒక్కరోజు వ్యవధిలో తల్లిదండ్రులు చనిపోయారు. వారి ద్వారా సంక్రమించిన లక్షల విలువ చేసే భూమిని తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కుమార్తె చారిటబుల్‌ట్రస్ట్‌కు విరాళంగా అందించి ఆదర్శంగా నిలిచారు. తుగ్గలికి చెందిన చల్లా వెంకటశంకర శర్మ (రిటైర్డ్ ఆర్‌అండ్‌బీ ఇంజినీర్), వెంకటజ్ఞానేశ్వరి దంపతులు కరోనాతో చనిపోయారు. వీరి ఒక్కగానొక్క కూతురు వెంకటనాగవేణి తల్లిదండ్రుల ద్వారా సంక్రమించిన తుగ్గలిలోని సర్వే నంబరు 816-4లోని 4.21 ఎకరాలు, 758 నంబర్‌లోని 20 సెంట్ల భూమిని అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం వద్దనున్న అమీనమ్మ చారిటబుల్ ట్రస్ట్‌కు విరాళంగా ఇచ్చారు. వృద్ధాశ్రమం, జగజ్జననీ అమ్మవారి ఆలయం, వేద పాఠశాల నిర్వహణకు దాతలు నాగవేణి, దోర్నాల విద్యాసాగర్ దంపతులు విలువైన ఆస్తిని దానమిచ్చినట్లు మంగళవారం ట్రస్ట్ నిర్వాహకులు పేర్కొన్నారు.

మినీ ట్యాంకుల ఏర్పాటు

హాలహర్వి: గూళ్యం గ్రామంలో నీటి ఎద్దడి పరిష్కారానికి రెండు మినీ ట్యాంకులను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ ఉలిగమ్మ తెలిపారు. ఆమె మంగళవారం ట్యాంకులను పరిశీలించారు. సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ నిధులతో మినీ ట్యాంకులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రజలకు గ్రామస్థాయిలో ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తుందని చెప్పారు.కురువ సంఘం జిల్లా డైరెక్టర్ బజారప్ప, వన్నూరప్ప, గాదిలింగప్ప తదితరులు పాల్గొన్నారు.